విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 25, మార్చి - 2024 4 పేజీలు

కరవు మండలాల్లో ముమ్మరంగా ఉపాధిహామీ పనులు : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలోని 10 కరవు మండలాల్లో ఉపాధి హామీ పనులకు ఇబ్బందులు లేకుండా అన్ని ముందస్తుచర్యలుచేపట్టినట్లు కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. జిల్లాలో ప్రభుత్వం ప్రకటించిన వరికుంటపాడు, దుత్తలూరు, మర్రిపాడు, కలిగిరి, కొండాపురం, కలువాయి, కందుకూరు, ఓలేటివారిపాలెం, లింగసముద్రం కరవు మండలాల్లో ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పని దినాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ పది మండలాల్లో పనులను గుర్తించి పని దినాలు కల్పించేందుకు కార్యచరణ రూపొందించినట్లు చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద పని ప్రదేశాల్లో వేసవి దృష్ట్యా కూలీలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టామన్నారు. అలాగే తాగునీటి సమస్య లేకుండా అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పీడీ వెంకట్రావు, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, ఆర్డబ్ల్యూసీ ఈఈ తిరుమల కుమార్ పాల్గొన్నారు.

కావ్య, వేమిరెడ్డి కోసం తరలివచ్చిన ఊళ్లకు ఊళ్ళు

- ఈ ఐదేళ్లలో అభివృద్ధి లేదన్న బీద రవిచంద్ర
- యువతకు ఉపాధి రావాలంటే బాబు రావాలన్న కావ్య
- రాబోయేది టీడీపీ ప్రభుత్వం అని తేల్చి చెప్పిన విపిఆర్

విశాలాంధ్ర - కావలి : నెల్లూరు టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కావలి టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి గురువారం రాత్రి దగదర్తి మండలానికి విచ్చేయడంతో వారికి మద్దతు తెలపడానికి, ఆశీర్వదించడానికి మండలం లోని ఊళ్లకు ఊళ్ళ ప్రజలు తరలి వచ్చారు. మాలేపాటి సోదరుల ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర సమక్షంలో నిర్వహించిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల పరిచయ కార్యక్రమానికి దగదర్తి మండల ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. జెండాలు చేపట్టి, పూల వర్షం కురిపిస్తూ తెలుగు తమ్ముళ్లు దగదర్తిని పసుపుమయం చేశారు. భారీగా బాణా సంచా పేలుస్తూ, అభిమానులు తమ ఆనందాన్ని చాటుకున్నారు. డీజే డప్పులతో ఉర్రూతలూగించారు. అనంతరం ప్రచార రథం ఎక్కిన నాయకులు ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీ చేపట్టారు. భారీగా తరలివచ్చిన జనంతో జాతరను మించిన పసుపు జాతర దగదర్తి లో జరిగింది. దగదర్తి మండలం లోని పలువురు నేతలు వైసీపీ నుండి టీడీపీ లో చేరారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ ఎన్నికల అనంతరం జరిగే విజయోత్సవ ర్యాలీలా పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారని మాలేపాటి సోదరులను అభినందించారు. 42 సంవత్సరాలుగా టీడీపీ జెండాను రెపరెపలాడిస్తున్న కుటుంబం మాలేపాటి కుటుంబం అని కొనియాడారు. టీడీపీ ప్రభుత్వం తీసుకోచ్చిన డిఎం, డిఆర్ ఛానెల్ పనులు ఈ వైసీపీ 5 ఏళ్ల పాలనలో పూర్తయ్యాయా?

2

జిల్లాలో ఓటర్ల చైతన్య కార్యక్రమాలు ముమ్మరం

జిల్లాఎన్నికల అధికారి ఎం.హరి నారాయణన్ పర్యవేక్షణలో స్వీప్ బృందాలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరు ఓటు హక్కునుఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా వినియోగించు కోవడమే ప్రధాన లక్ష్యంగా జిల్లాలో సిస్టమేటిక్ ఓటర్ఎడ్యుకేషన్, ఎలక్టోరల్ పార్టిసిపేషన్ కమిటీ విస్తృతంగా ఓటరు చైతన్య కార్యక్రమాలను చేపడుతోంది. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో గతాని కంటేఓటింగ్ శాతాన్ని పెంచడం, ఓటర్లందరూ ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా, స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో చైతన్యం నింపడమే లక్ష్యంగా జిల్లాఎన్నికల అధికారిఎం హరి నారాయణన్ పర్యవేక్షణలో స్వీప్ బృందాలు ఓటరు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నాయి. జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, పిడి డిఆర్డిఏ సాంబశివారెడ్డి కన్వీనర్‌గా, నుడా వైస్ చైర్మన్ బాపిరెడ్డి నోడల్ అధికారిగా,వివిధ శాఖలఅధికారులు మెంబర్లుగా జిల్లాలో ఓటరుచైతన్య అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక స్వీప్ నోడల్ అధికారిగా ఎంఈఓ/డిఈ, ఇద్దరు ఏపీఎంలు, 8 మంది నోడల్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేశారు. వీరికి ఇప్పటికే శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేశారు. ప్రతి నియోజకవర్గంలో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్, ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ లెవెల్ క్లబ్స్ ను ఏర్పాటుచేసి, యూత్ ఓటర్లు, సీనియర్ సిటిజెన్లు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులను భాగస్వామ్యం చేస్తూ ఓటర్ అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడమే ఈ క్లబ్బుల ప్రధాన ఉద్దేశం. జిల్లాలో 2282 ఈ ఎల్ సి, 4790 బూత్ లెవెల్ క్లబ్బులను, 532 క్యాంపస్ అంబాసిడర్లను నియమించారు. ఓటుగొప్పతనం,వినియోగించుకోవలసిన ఆవశ్యకతను తెలుపుతూ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కల్పిస్తున్నారు. ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, యూట్యూబ్ మొదలైన సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ఓటర్లను చైతన్యపరిచే కార్యక్రమాలను చేపడుతున్నారు. క్యూఆర్ కోడ్ డిస్ప్లే చేస్తూ,దాన్ని స్కాన్ చేయగానే ఓటరు చైతన్య కార్యక్రమాలు ప్రసారమయ్యేలా రూపొందించారు. పోలింగ్ తేదీ మే 13 తప్పకుండా గుర్తుంచుకోవాలని, మన అభ్యర్థి గురించి తెలుసుకోవాలని పోస్టులు తరచూపెడుతూ ఓటర్లను చైతన్య పరుస్తున్నారు. జిల్లాలో ప్రముఖ వెయిట్ లిఫ్టర్ కే తులసి,సామాజిక కార్యకర్త అరుణకుమారి, ఇంటర్నేషనల్ కబడ్డీ ప్లేయర్ మహేష్ బాబును జిల్లా ఐకాన్లుగా గుర్తించి, వారి ద్వారా ఓటు విలువనుతెలుపుతూ వీడియో సందేశాలను ప్రసార మాధ్యమాల్లో ప్రసారం చేస్తున్నారు. జిల్లాలో 2019 సార్వత్రిక ఎన్నికల్లో 79.77 శాతం పోలింగ్ నమోదయిందని,ఈ పోలింగ్ శాతాన్ని మరింత పెంచడమే లక్ష్యంగా జిల్లాలో ఓటరు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నట్లు కలెక్టర్ హరి నారాయణన్ తెలిపారు. తక్కువ పోలింగ్ శాతం నమోదైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఓటింగ్ శాతం పెరిగేలా, ఆ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ ఫెసిలిటీ సెంటర్‌ను ఏర్పాటుచేసి ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని

2

నెల్లూరులో వైసిపి గెలుపు ఖాయం :విజయసాయిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు వైఎస్ఆర్ సీపీ పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి ఆదివారం నెల్లూరు లోని ఆయనకార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ప్రజలు నెల్లూరు పార్లమెంటుతో పాటు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని ఒక నిర్ధారణకు వచ్చి ఉన్నారు.అది చూసి ఓర్వలేని తెలుగుదేశం కూటమి తన పైన అసత్య ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు.అలాగే చట్ట సభల్లో ఎక్కడా జనసేన పార్టీకి ప్రాతినిధ్యం లేదు. కేవలం చట్ట సభల్లోకి రావడానికే టిడిపి బిజెపిలతో పొత్తు పెట్టుకున్నారు.2009లో నెల్లూరు లోక్ సభస్థానంజనరల్కేటగిరికికేటాయించారు.నా సొంత ప్రాంతం నెల్లూరు నుంచి పోటీ చేయడం సంతోషంగా ఉందన్నారు. టిడిపికి నెల్లూరు నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థిలేక మాపార్టీ నుంచి తీసుకున్నారు. ఇది దివాళాకోరుతనం కాదా?మా పార్టీ ద్వారా అన్నీపొంది కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.వేమిరెడ్డి ఇతర నేతలు నైతిక విలువలు పక్కనపెట్టి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. విశాఖ పోర్ట్ కు మాదకద్రవ్యాలు కలిగిన కంటైనర్ వస్తేదానిని వైఎస్ఆర్సిపికి అపాదించారు..సంధ్య ఆక్వా కంపెనీ చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన వారిదే. వారికి టిడిపినేతలతో మంచి సంబంధాలు ఉన్నాయి.మాదక ద్రవ్యాలు దిగుమతి పై సి.బి.ఐ.విచారణజరుగుతోందన్నారు.హైదరాబాద్‌లో దొంగ నోట్ల వ్యవహారంలో రామకృష్ణ గౌడ్ పేరు బయటకు వచ్చింది. ఆయనచంద్రబాబుతో ఉన్న ఫోటోను పత్రికలు ప్రచురించాయన్నారు. బ్రెజిల్ రాయబారిగా సురేష్కెరెడ్డి వున్నారు. ఆయనసామాజిక వర్గం చూసి మాకు అపాదిస్తున్నారు.ఈ ఎన్నికల్లో చంద్రబాబు కు ఆరు అసెంబ్లీ స్థానాలు మాత్రమే వస్తాయి.అనిల్ కుమార్ .ప్రసన్న కుమార్ రెడ్డిలు చేసిన వ్యాఖ్యల్లో

2

ప్రసన్న ఓటమి భయంతోనే వేమిరెడ్డి దంపతులపై అసత్య ఆరోపణలు

డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఖండన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రసన్న కుమార్రెడ్డి నీ చరిత్ర బయట పెట్టేందుకు ఒక్క క్షణం చాలు కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పై ఆయన భార్య ప్రశాంతి రెడ్డి పై చేసిన విమర్శలకు నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తన కార్యాలయంల ఆదివారం మీడియా సమావేశం నిర్వహించిఅదే రీతిలో ఘాటైన ప్రతి విమర్శలుచేశారు. కోవూరు ఎమ్మెల్యేప్రసన్న కుమార్రెడ్డిమాట్లాడడం మొదలుపెడితే నీకన్నా గలీజుగా మాట్లాడుతాంనీ చరిత్రను వీధిలో పెడతాం.నెల్లూరు జిల్లా నుండి పుచ్చలపల్లి,నేదురుమల్లి, నల్లపురెడ్డి లాంటి వారు జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన చరిత్ర వుంది.కోవూరు శాసనసభ్యులునల్లపురెడ్డిప్రసన్నకుమార్ రెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని వారిసతీమణి ప్రశాంతి రెడ్డిని నోటికొచ్చినట్టు మాట్లాడారు. మేము నీ గురించి మాట్లాడాలంటే ప్రసన్న కుమార్ రెడ్డి కొండపల్లి గురవయ్య దగ్గర నుండి మాట్లాడడం మొదలు పెడితేతట్టుకోలేవు, నిన్న మొన్నటి దాకా వేమిరెడ్డి ఇంటి దగ్గరకు వచ్చి వాళ్ళ కాళ్ళ దగ్గర తిరిగిన విషయం మరిచి పోయావా,మీకులదైవం కోటమ్మగుడిలో నాకు అన్నదమ్ములు లేరు వారికి పిండ ప్రధానం చేసిన చరిత్ర నీది..నువ్వా ప్రభాకర్ రెడ్డి దంపతులను విమర్శించేది. అదేవిధంగా ఎంపీ విజయ సాయిరెడ్డి ఇది విశాఖ కాదు నెల్లూరు, మా ప్రాంతంలో నిన్న పర్యటించారు. కనీసం ఆయన పర్యటించిన ప్రాంతంలో కార్పొరేటర్ పేరు తెలియదు. నీఓటు ఎక్కడ వుంది విజయ సాయిరెడ్డి విశాఖలోని సీతమ్మధారలో నీఓటు వుంది.జగన్మోహన్ రెడ్డి నిన్ను విశాఖ నుండి తరిమేశాడు. నీఅల్లుడు అరవిందో కంపెనీల పేరుతోవిశాఖనుండి, పోర్టుల నుండిఏమీ చేస్తున్నాడో తెలియదా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం మళ్ళీ రాధని నీ అల్లుడు చేత రూ.50 కోట్లు బిజెపికి ఇప్పిం చావు..నీకు వేమిరెడ్డికి

2

ఇనుప పెట్టెల నుంచి ఈవీఎంల వరకు..!

– తొలిసారి ఒక్కో అభ్యర్థికి ఒక్కో ఇనుప పెట్టె
– నేడు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు వినియోగం

విశాలాంధ్ర - కొండాపురం : స్వాతంత్ర్యం అనంతరం దేశంలో తొలి సార్వత్రిక ఎన్నికలు 1951 అక్టోబర్ 25 నుంచి 1952 ఫిబ్రవరి 21 మధ్య జరిగాయి. ఈ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులకు పోలింగ్ కేంద్రంలో ఒక్కొక్క అభ్యర్థికి ఒక్కొక్క రంగు కలిగిన ఇనుప పెట్టెలను ఉపయోగించారు. ప్రతి ఇనుప పెట్టెపై అభ్యర్థి పేరు మరియు ఎన్నికల గుర్తు కనిపించే విధంగా లేబుల్ ఏర్పాటు చేశారు. ఓటర్లు బ్యాలెట్ పత్రాన్ని నచ్చిన అభ్యర్థి బ్యాలెట్ పెట్టెలో వేసేవారు. 1957లో జరిగిన రెండవ సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇదే విధానం కొనసాగింది. 1962లో జరిగిన మూడవ సార్వత్రిక ఎన్నికలలో ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఒకే బ్యాలెట్ బాక్స్ ఉపయోగించారు. అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తులు ముద్రించిన బ్యాలెట్ పత్రాన్ని ఇచ్చి నచ్చిన అభ్యర్థి గుర్తుపై ముద్ర వేసే విధానం ప్రవేశపెట్టారు. 1982లో కేరళలోని పరూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికలలో 50 పోలింగ్ కేంద్రాలలో మొదటిసారిగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను వినియోగించారు. 1998లో మధ్యప్రదేశ్ ,రాజస్థాన్ ,ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో 16 స్థానాలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు వినియోగించారు. 2004లో మొత్తం 543 పార్లమెంటు స్థానాలకు పూర్తిస్థాయిలో ఈవీఎంల వినియోగం జరిగింది. ఈవీఎంల వినియోగంతో ఫలితాలు గంటల్లో వెలువడుతున్నాయి.

జిల్లాలో ఓటర్ల చైతన్య కార్యక్రమాలు ముమ్మరం

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే ఈవీఎంలపై అవగాహన కల్పించామని, పోస్టర్లు, కరపత్రాల ద్వారా ఓటు వినియోగం, ప్రాధాన్యతపై ముమ్మరంగా ప్రచారం చేపడుతున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఓటింగ్ శాతం పెంచేందుకు 100 శాతం ఓటరు స్లిప్పులనుడోర్టుడోర్ అందించేలా చర్యలు చేపట్టనున్నట్లు డిఆర్డిఏ పి డి సాంబశివారెడ్డి చెప్పారు. ఓటర్లకు వందనం పేరుతో ఉద్యోగరీత్యా దూర ప్రాంతాల్లో ఉన్న వలస ఓటర్లకు కూడా ఫోన్ ద్వారా వారి ఓటుఏ పోలింగ్ కేంద్రంలో ఉందో కూడా తెలియజేసేలా సమాచారం అందించి, ఓటు హక్కు తప్పకుండా విని యోగించుకోవాలని కోరనున్నట్లు చెప్పారు.జనసంచార ప్రదేశాల్లో కియోస్కోలను ఏర్పాటుచేసి ఏపీ కార్డునెంబర్ ఆధారంగాతమ ఓటు ఎక్కడ ఉందో తెలుసుకుని సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లుఆయన చెప్పారు. జిల్లావ్యాప్తంగా బైక్ ర్యాలీలు,పోస్టర్ క్యాంపెయిన్, మానవహారాలు ఏర్పాటుచేసిఓటుహక్కుపైవిస్తృతంగాఅవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. నెల్లూరు నగరంలో ఎంజి మాల్‌లో సెల్ఫీ బూత్ కూడా ఏర్పాటుచేసి ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలను చేపట్టినట్లుచెప్పారు.క్లాప్ వాహనాలు, రేషన్ బియ్యం పంపిణీ వాహనాల ద్వారాఆడియోక్లిప్పులను ప్రసారంచేస్తూ పోలింగ్తేదీ, ఓటుప్రాధాన్యత, వినియోగించుకోవలసిన ఆవశ్యకతపై మరింత అవగాహన కల్పిస్తున్నట్లు పీడీ వివరించారు.

ప్రసన్న ఓటమి భయంతోనే వేమిరెడ్డి దంపతులపై అసత్య ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి)

పోలికా సాయి రెడ్డి,జిల్లాలో ఒక్కో చోట ఒక్కొక్క మ్యానిఫెస్టో పెడతాడు అంట150 కోట్లతో విశాఖ లో ప్యాలెస్ కడుతున్న సాయిరెడ్డి నిరుపేద అంట.విజయ సాయిరెడ్డిని నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా ప్రకటించగానే నెల్లూరు జిల్లాలో ప్రజలు తమ స్థలాలకు కంచెలువేసుకుంటున్నారు. వేమిరెడ్డి సొంతంగా కష్టపడి సంపాదించిన డబ్బుతో ఎన్నో సేవా ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మీరు ఏమిచేసారో ఏమీ చేస్తారో ప్రజలకు చెప్పుకోండి,అంతే కానీ మా వేమిరెడ్డి జోలికి వస్తే ఊరుకునేది లేదు. మీకు తగిన గుణపాఠం చెప్తామని రూప్ కుమార్ యాదవ్ హెచ్చరించారుఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తహసీన్ ఇంతియాజ్, గోగుల నాగరాజు, దేవం కొండ సుజాత, అస్మా మైనుద్దీన్, నెల్లూరు జిల్లా టిడిపి సీనియర్ నాయకులు దార్ల వెంకటేశ్వర్లు, నిశ్చల్ కుమార్ రెడ్డి, అల్లంపాటి జనార్దన్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

కావ్య, వేమిరెడ్డి కోసం తరలివచ్చిన ఊళ్లకు ఊళ్ళు

(మొదటి పేజీ తరువాయి)

అని ప్రశ్నించారు. ఎయిర్ పోర్టు లో ఒక్క ఇటుక అయినా పెట్టారా? అని విమర్శించారు. ఎయిర్ పోర్టు తరలిపోతున్న అడ్డుకోలేక పోయారని అన్నారు. వైసీపీ పాలనలో దగదర్తి మండలంలో ఒక్క ఇండస్ట్రీ అయినా వచ్చిందా? అని ప్రశ్నించారు. సిమెంట్ రోడ్లు, చెరువులు, కాలువలు చేసింది, అన్ని విధాల అభివృద్ధి చేసింది టీడీపీ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. ఎయిర్ పోర్టు భూముల్లో కూడా ఎమ్మెల్యే గ్రావెల్ తవ్వుకున్న పరిస్థితి మనం చూశామని అన్నారు. ప్రతి ఒక్కరూ బూత్ లెవెల్ లో కష్టపడి పనిచేసి టీడీపీ కి మెజారిటీ తీసుకురావాలని, ఆగిపోయిన అన్ని పనులను పూర్తి చేసి చూపుతామని ఆయన తెలిపారు. అనంతరం కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ పారిశ్రామికంగా మన ప్రాంతం అభివృద్ధి చెందితేనే యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. అభివృద్ధి చేసే చంద్రబాబుని మనం గెలిపించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసి ఎమ్మెల్యే గా నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో గెలిచేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, ఇందులో ఎలాంటి సందేహాలు వద్దని అన్నారు. దగదర్తి లో ఎయిర్ పోర్టు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండల అధ్యక్షులు అల్లం హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి చేజర్ల ఇబ్రహీం, కావలి నియోజకవర్గ పరిశీలకులు బొమ్మి సురేంద్ర, రాష్ట్ర కార్యదర్శులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, పమిడి రవికుమార్ చౌదరి, కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, మాజీ ఆప్కాబ్ చైర్మన్ కొండూరు పాల్ శెట్టి, శ్రీహరి నాయుడు, పెద్ద ఎత్తున టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నెల్లూరులో వైసిపి గెలుపు ఖాయం :విజయసాయిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

వాస్తవాలు ఉన్నాయన్నారు..అనైతికయుద్దాన్నిప్రారంభించిందిటిడిపినేకొందరుఎంఎల్ఏ.స్థాయి వ్యక్తులుకూడా వీధిరౌడీల్లా వ్యవహరిస్తున్నారన్నారు. నెల్లూరులో మీకు ఓటు హక్కు లేదు అని ఆరోపణపై ఆయన సమాధానం ఇస్తూ భారత రాజ్యాంగం ప్రకారం నెల్లూరులో కూడా ఓటు హక్కును నమోదు చేసుకుంటాఎక్కడ నివసిస్తే అక్కడఓటును నమోదుచేయించు కోవడం పరిపాటి. ఎలెక్టోరల్ బాండ్స్ పై ఆయనస్పందిస్తూవ్యాపారస్తులు,పారిశ్రామిక వేత్తలు రాజకీయ పార్టీలకు విరాళాలు ఇస్తున్నారుఎలెక్టోరల్ బాండ్స్ చట్ట వ్యతిరేకం కాదన్నారు.గత ఎన్నికల్లో టిడిపి,బిజెపికి కి కూడా బాండ్స్ ద్వారా నిధులు వచ్చాయన్నారు.ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైకాపా ఘన విజయం తథ్యం రాజన్న

విశాలాంధ్ర-ఉదయగిరి : రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం పట్టణంలోని నాగుల బావి వీధి చాకలి పాలెం గొల్లపాలెంలో విస్తృతంగా పర్యటించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే రాష్ట్రంలో 175 స్థానాలకు 175 స్థానాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రతి గడప లో అందించిన సంక్షేమ పథకాలు పై ప్రజలు చూపుతున్న ఆధార అభిమానాలు ఆయన ఆశించిన సీట్లు 175 సీట్లు రావడం ఖాయమన్నారు. ప్రతి గడపకు లక్ష నుండి 10 లక్షల వరకు నగదు అందినట్లు వారు సంతోషం వ్యక్తం చేశారని ఇలాంటి నాయకున్ని గెలిపించుకోవడం మా బాధ్యతన్నారు.నియోజకవర్గంలో 50,000 పైబడి ఉదయగిరి మండలంలో 9000 పైచిలుకు మెజార్టీ రావడం ఖాయమన్నారు. అనంతరం ఓ బ్యాంకు పై పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి మోడీ రామాంజనేయులు మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి ఎంపీటీసీలు భాస్కర్ రెడ్డి గొల్లపల్లి తిరుపతయ్య సర్పంచులు గౌస్ మొహిద్దిన్ జిల్లా వక్స్ బోర్డ్ డైరెక్టర్ ఎస్దాని నాయకులు జై సింహ ఆక్కుల రెడ్డి రియాజ్ వెంగల్ రెడ్డి అశోక్ కుమార్ పెంచలయ్య పాల్గొన్నారు.

గోవిందనామస్మరణతోమార్మోగిన బిలకూట క్షేత్రం

అంగరంగవైభవంగా శ్రీనివాసునికళ్యాణం

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం కొండ బిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీనివాసుని కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు కళ్యాణాన్ని తిలకించేందుకు తరలి వచ్చినఆశేష భక్తుల గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది శ్రీవారి కల్యాణంలో రాజ్యసభసభ్యుడు బీదామస్తాన్ రావు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నాడు ఆస్థానవేదపండితులు స్వామివారి కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు అనంతరం రథాసీనుడైన స్వామివారు కొండ బిట్రగుంట పాత బిట్రగుంట పురవీధులలో ఊరేగి భక్తులకు కనువిందు చేశాడు.

నూతన వధువును ఆశీర్వదించిన ఇంటూరి రాజేష్

విశాలాంధ్ర- ఓలేటి వారిపాలెం :మండలం లోని సింగిమనేని పల్లె గ్రామంలో ఉన్నం యలమంద - మాధవి గార్ల కుమార్తె వివాహానికి హాజరై నూతన పెళ్లి కూతుర్ని అక్షింతలు వేసి ఆశీర్వదించిన నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూ రాజేష్ వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు .

మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేకపాటి

విశాలాంధ్ర-ఉదయగిరి :పట్టణ మాజీ సర్పంచ్ షేక్ గాజుల జాఫర్ సా కుటుంబాన్ని స్థానిక శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నటి వెంకట్ రెడ్డితో కలిసి పరామర్శించారు. ఆదివారం మాజీ సర్పంచ్ జాఫర్ సా చిన్న కుమార్తె హాజీర ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ ఇటీవల అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్ గాజుల జాఫర్ సార్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మట్ల లక్ష్మయ్య గూడూరు వెంకటేశ్వరరావు బాబు హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-గుడ్లూరు: సాధారణ ఎన్నికలు - 2024 లో భాగముగా ప్రస్తుతము ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గుడ్లూరు మండలం నందు గల కళ్యాణం మండపంలో ఎంసీసీ నోడల్ ఆఫీసర్ వై వెంకటేశ్వరరావు ఉత్తర్వులు లేకుండాఎలాంటి రాజకీయ పార్టీలు సమావేశాలు నిర్వహించుకొనుటకు అనుమతించవద్దని సదరు కళ్యాణ మండపాల యజమానులను ఆదేశించారు. మద్యం దుకాణాలలో ఎవ్వరికి కూడాను బల్క్ ఆర్డర్‌లో మద్యం సరఫరా చేయరాదన్నారు. పట్టణంలోని పాన్ బ్రోకర్ దుకాణలలో, పెద్ద మొత్తంలో బంగారంను కుదవ పెట్టుకొని నగదు ఇవ్వవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంసీసీ టీం పాల్గొన్నారు.

బుర్రాకు మద్దతుగా నిలిచిన వైసిపి లీగల్ సెల్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు కోర్టు లోని వైయస్సార్ సిపి లీగల్ సెల్ న్యాయవాదులు అందరూ ఆదివారం ఉదయం నియోజకవర్గ వైయస్సార్ సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. వైసిపి అభ్యర్థి అయిన మీకు, పార్లమెంటు అభ్యర్థి అయిన వి. విజయసాయిరెడ్డి కి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారున్నీ సాధ్యమైనంత వరకు వ్యక్తిగతంగా కలవాలని, శాసనసభ్యులు మానుగుంట మహిధర్ రెడ్డి అందించిన సంక్షేమం అభివృద్ధి కొనసాగించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు గౌడపేరు కోటేశ్వరరావు, పెన్నా కృష్ణయ్య, లింగాబత్తిన బ్రహ్మయ్య, సి హెచ్ నాగేంద్ర శర్మ, బక్కమంతుల వెంకటేశ్వర్లు, కె.రాజశేఖర రెడ్డి,డి.మాధవరావు, యన్. యలమంద రావు, షేక్ జిలానీ, షేక్ యాసిన్, షేక్ బాషా, సునీల్, జె. వసంత లక్ష్మి, ముప్పవరపు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

చెన్ను తోటలో మెట్టుకూరుతో రాపూరు యువత

విశాలాంధ్ర -రాపూరు : వేంకటగిరి నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చెయనున్న మెట్టుకూరు ధనుంజయ రెడ్డి సోమవారం వేంకటగిరిలోని ఎస్ఆర్ కళ్యాణ మండపంలో జరిగే ఆత్మీయ సమావేశానికి చెన్ను వర్గం,చెన్ను ఆత్మీయులుఅభిమానులతో సమీక్షించి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీపై నిర్ణయం ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం రాపూరు టౌన్ యువత పడమటి వీధి,కాపు వీధి 50మంది యువత చెన్నుతోటలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచల కోన దెవస్థాన పాలకవర్గ మాజీ చె ర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి తో నల్ల వడ్ల వేంకటరమణారెడ్డి,మధు రెడ్డితో కలిసి సోమవారం వేంకటగిరిలో జరిగె సమీక్షా సమావేశంకు యువత హాజరు కానున్నారు.

అక్రమంగా నగదు తరలిస్తే చర్యలు:ఎన్నికల అధికారి ఓబులేసు

విశాలాంధ్ర-మనుబోలు : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో వాహనాలలో అక్రమంగా భారీగా నగదు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారి బి చిన్న ఓబులేసు హెచ్చరించారు. ఆదివారం మండలంలోని బద్దెవోలు క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లాల చెక్ పోస్ట్ ను ఆయన పరిశీలించారు. రికార్డులు పరిశీలించారు. సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయా లేదా అని తనిఖీ చేశారు. ఎటువంటి బిల్లులు లేకుండా 50వేల కంటే అధిక మొత్తంలో నగదును తరలించరాదన్నారు. అలా తరలిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నరు. వాహనాలను తనిఖీ చేసేటప్పుడు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. చెక్పోస్ట్ విధులు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదన్నారు. ఎస్సై అజయ్ కుమార్ పనితీరు బాగుందని చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడంపై ఆయన అభినందించారు. ఆయన వెంట ఉప తహసిల్దార్ శివప్రసాద్ విఆర్ఓ అఖిల్ ఏఎస్ఐ ముజీర్ భాష ,కానిస్టేబుల్ అత్తర్ భాష ,అరుణ్ కుమార్ ,మస్తాన్ తదితరులు ఉన్నారు.

తిరుమల దర్శనానికి వెళ్లిన టిడిపి నేతలు

విశాలాంధ్ర -మనుబోలు: సర్వేపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ ని ప్రకటించడంతో ఆదివారం తిరుమలకి వెళ్లి ఆ ఏడుకొండల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కు తీర్చుకోవడం జరిగింది.మళ్ళీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన తరవాత మళ్ళీ మీ కొండకి వస్తామని ఆ వేంకటేశ్వర స్వామి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు శివుడు రాజ గౌడ్,టీ.పీ గూడూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మన్నెం కిరణ్ కుమార్ గౌడ్,మనుబోలు పార్టీ అధ్యక్షులు సాని వెంకట రమణయ్య, బీసీ సెల్ అధ్యక్షులు చల్లగిరి ప్రసాద్ తదితరులున్నారు.

వంటేరు సమక్షంలో టీడీపీలో 150 మంది చేరిక

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : టీడీపీ-జనసేన-బీజేపీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నుండి తెలుగుదేశం పార్టీ లోకి చేరికలు ప్రారంభం అయ్యాయి. కావలి మాజీ శాసన సభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రాహ్మణ కాక పంచాయతీ లోని 9వ మైలు, అంబేద్కర్ కాలనీ, జువ్వి చెట్టు పాలెం, బ్రాహ్మణక్రాక అగ్రహారం, బ్రాహ్మణ కాక నుండి సుమారు 150 మంది వైసిపి కార్యకర్తలు ఆదివారం నెల్లూరులో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికీ వేమిరెడ్డి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కావలి, ఉదయగిరి నియోజకవర్గాల నుండి ఇక ప్రతి రోజు చేరికలు ఉంటాయని వంటేరు వేణుగోపాల్ స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో తప్పకుండా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు.

పీకేపాడు ఇసుకరీచ్‌ను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-అనంతసాగరం: జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని పడమటి ఖమ్మంపాడులో ఇసుక రీచ్ ను ఆదివారం తాసిల్దార్ నరసింహారావు ఆధ్వర్యంలో జిల్లా మైనింగ్ అధికారులు , సబ్ అధికారులు సందర్శించి త్రవ్వకాలపై నివేదిక ఇవ్వనున్నట్లు తహసిల్దార్ నరసింహారావు తెలిపారు. ఎన్నికల నియమాలు దృష్టిలో ఉంచుకొని రీచ్ లో ఇసుక సరఫరా నిలిపివేసినట్లు, అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వైసీపీ తీర్థం పుచ్చుకున్న టీడీపీ శ్రేణులు

మేకపాటి విజయీభవ యాత్రకి బ్రహ్మరథం

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని వెలిగండ్ల గ్రామం నుండి తెలుగుదేశం పార్టీ నుండి 10 కుటుంబాలు ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం తూర్పు ఎర్రబల్లి పంచాయతీ లో బసిరెడ్డి పల్లి అన్నంవారి పల్లి కొత్తపల్లి కొట్టేవారి పల్లి ఎస్సి ఎస్టీ కాలనీ లలో మేకపాటి రాజ గోపాల్ రెడ్డి విజయీభవ యాత్ర భారీ జనసందోహంతో జరిగింది. స్వచ్ఛంధంగా మహిళలు వృద్ధులు ప్రజలు మండుటెండను లెక్కచేయకుండా మేకపాటి రాజ గోపాల్ రెడ్డి విజయీభవ యాత్ర లో పాల్గొనిన్నారు.ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గం సమన్వయ కర్త మేకపాటి రాజ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశం లోనే మంచి చేసి ఉంటేనే ఓటు వేయండి అని అడిగే ఒకేఒక దమ్మున్న నాయకుడు జగనన్న అని.. ప్రతి సంక్షేమ పదకం పేదల ఇళ్లకి నేరుగా చేర్చిన ఘనత మన ముఖ్యమంత్రి జగనన్నదేనన్నారు. పేదరికం రూపుమాపి ప్రతి ఒక్కరిని మంచిగా చూసుకోవాలని పరితపిస్తున్న జగనన్న ని తిరిగి ముఖ్యమంత్రి చేసుకునేందుకు మే లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేకపాటి రాజ గోపాల్ రెడ్డి అను నాకు ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డికి ఇద్దరికి రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

స్వర్ణాజీపురం నుంచి టీడీపీలో భారీగా చేరికలు

విశాలాంధ్ర- గుడ్లూరు : మండలంలో సైకిల్ స్పీడ్ పెరిగింది. కందుకూరు నియోజకవర్గ టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వర రావుపైన నమ్మకంతో, వివిధ వర్గాల ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నారు.గుడ్లూరు మండలం స్వర్ణాజీపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపి కండువాలు కప్పుకున్నారు.వారందరికీ ఆత్మీయ స్వాగతం పలికిన నాగేశ్వరరావు గారు, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని సూచిస్తూ, ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.

బుర్రాతోనే మా పయనం..మతకని ఏడుకొండలు

విశాలాంధ్ర- ఓలేటి వారిపాలెం : కందుకూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కందకూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి బొకే అందజేసిన మాలకొండ వైఎస్సార్ సీపీ నాయకులు మతకని ఏడుకొండలు ఈ కార్యక్రమంలో అయన వెంట తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వాల్మీకి సంఘం నాయకులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలోని పలు వార్డులకు చెందిన వాల్మీకి సామాజిక వర్గం నేతలు... వైసీపీని విడిచిపెట్టి తెలుగుదేశం పార్టీకి జై కొట్టారు. నలబోతుల మురళి, జల్లి రంగ స్వామి, పాలేటి హైమావతి ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ దుర్మార్గాలను వ్యతిరేకిస్తూ టిడిపిలో చేరటం సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

రాజేష్ కు బ్రహ్మరథం

విశాలాంధ్ర - ఉలవపాడు : తెలుగు దేశం పార్టీ అభ్యర్థత్వానికి ఆశించి బంగపాటు గురైన ఇంటూరి రాజేష్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగేందుకు సన్నద్ధమై మండల పరిధిలోని కరేడు లో మీ ఇంటికి మీ రాజేష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కరేడు ప్రజలు ఆయన బ్రహ్మ రథం పట్టారు భారీగా తరలి వచ్చిన ఇంటూరు రాజేష్ అభిమానులు జైహో నినాదాలు చేశారు.

ప్రకాశం ఇంజనీరింగ్ విద్యార్థుల విజ్ఞాన యాత్ర

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : దేశ వ్యవసాయ రంగంలో ఆర్థిక సామాజికంగా కీలకం కానున్న పాడి పరిశ్రమ సందర్శన తమ భవిష్యత్తుకు బాటలు వేస్తుందని ఇంజనీరింగ్ విద్యార్థులు ముక్తకంఠంతో చెప్పారు. ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఈ.సీ.ఈ, కంప్యూటర్ సైన్సు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మరియు ఈ.ఈ.ఈ విద్యార్థులు శనివారం చేబ్రోలు మండలం లోని వడ్లమూడి లో ఉన్న సంగం డెయిరీను సందర్శించారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సందర్శనకు అనుమతి మంజూరు చేసిన డెయిరీ హెచ్.ఆర్ మేనేజర్ బాలాజీ కి రామయ్య కృతజ్ఞతలు తెలిపారు రామయ్య. ఇంజనీరింగ్ విద్యార్థులను భిన్నంగా సంగం పాల డైరీ సందర్శన ఏర్పాటు చేయడం ప్రకాశం కళాశాల సామాజిక దృపకదానికి నిదర్శనం అని బాలాజీ కొనియాడారు.దివంగత ధూళిపాళ్ల వీరయ్య చౌదరి పాల ఉత్పత్తిదారుల కోసం తన జీవితకాలంలో పోరాడి ట్రస్ట్ ఏర్పాటు చేసి సంగం డెయిరీ విజయానికి బాటలు వేశారని సంగం డెయిరీ చరిత్రను హెచ్. ఆర్ విభాగ ఉద్యోగి యం. సతీష్ విద్యార్థులతో పంచుకున్నారు.సంగం డెయిరీ లో పాలు మరియు పాల ఉత్పత్తులను సేకరించడం, అప్పగించడం, ప్రాసెసింగ్ చేయడం, సంరక్షించడం, ప్యాకింగ్ చేయడం, మార్కెటింగ్ చేయడం, విక్రయించడం మరియు ఎగుమతి చేయడంలో కంపెనీ అనుసరించే పద్ధతులను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు సతీష్. ఆంధ్రప్రదేశ్‌లోని వడ్లమూడి గ్రామంలోని యూనిట్ రోజుకు 8 లక్షల లీటర్ల పాల ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని కలిగి ఉండటం. వివిధ రకాల పశువుల మేతలు, ఇంధన నూనెలు మరియు విత్తనాలతో కూడా వ్యాపారం చేయడం వంటి ప్రత్యేకతలు కలిగిన డెయిరీ నీ సందర్శించడం విద్యార్థుల అదృష్టం అని రామయ్య పేర్కొన్నారు.ప్రపంచ ఆహార వ్యవస్థలో ముఖ్యమైన భాగం పాలు, గ్రామీణ ప్రాంతాల స్థిరత్వంలో కీలక పాత్ర పోషించే పాల డైరీ ల సందర్శన తో ఇంజినీరింగ్ విద్యార్థులలో సామాజిక జ్ఞాన అవగాహన కల్గుతుందని కళాశాల డైరక్టర్ డాక్టర్ కె. విజయ శ్రీనివాస్ వ్యక్త పరిచారు. ఇంజనీరింగ్ విద్యతో పాటు సమాజ భాద్యతను విద్యార్థులో పెంపొందించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం తమ కళాశాల కర్తవ్యం అని శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. విద్యార్థులు డెయిరీ సందర్శనతో పాటు కోటప్పకొండలో వెలిసిన శ్రీ త్రికోటేశ్వర స్వామిఆలయానికి సందర్శించారు. డైరీ సందర్శనలో కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్స్ గురు శేషు, సులోచన, సుధారాణి, శైలజ లు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యానికి బలైన చేనేత కుటుంబాల్ని ఆదుకోవాలి- బడితల శ్రీనివాసులు

విశాలాంధ్ర - ఉలవపాడు : వైయస్సార్ జిల్లా ఒంటిమిట్ట మండలం, చెందిన కొత్త మాధవరానికి చెందిన నిరుపేద చేనేత కార్మికుడు సుబ్బారావు కుటుంబం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యానికి కారణంగా తనకు చెందిన భూమి మరొకరి పేరుపై రాజకీయ ఒత్తిడి కారణంగా మార్చి అన్యాయం చేసిన, నెలల తరబడి అనేక పర్యాయాలు విన్నవించిన ప్రయోజనం లేక, తీవ్రమైన ఆవేదనతో కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకోవడం రాష్ట్రంలోని యావత్తు చేనేత సమాజం దిగ్భ్రాంతికి చెందింది అని తనని కలిచివేసిందని ఇంతటి విపత్తుకు కారణమైన రెవెన్యూ అధికారులను తక్షణం శిక్షించి చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలి, ప్రభుత్వం ఆ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి. మరొకసారి నిరుపేద చేనేత కుటుంబాలలో ఇలాంటి విషయాలు జరగకుండా కఠిన చర్యలు నిబంధనలు ఉండేలా తీసుకోవాలి అని కైకాల చేనేత సంక్షేమ సంక్షేమ సంఘం తరుపున ఆయన డిమాండ్ చేశారు.

నేదురుమల్లిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-రాపూరు : వైఎస్ ఆర్ సిపి వేంకటగిరినియేజకవర్గ అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని గెలిపిం చాలని రాపూరు మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ పరిధిలోని బోజ్జన పల్లి గ్రామ సచివాలయ పరిదిలోని బూత్ నెంబర్-82 పరిధిలో చెర్లోపల్లి స్థానిక వైఎస్సార్ సీపీ నాయకుడు ఉమామహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి వేంక టగిరి నియేజక వర్గ అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ని గెలిపించాలని కరపత్రాలను అందజెసారు.

కట్టువపల్లిలో వైసిపి ఇంటింటా ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - మనుబోలు : మనుబోలు మండలం లోని కట్టువపల్లి గ్రామం లో సర్వేపల్లి నియోజక వర్గం వైయస్సార్ సిపి పార్టీ అభ్యర్థి కాకాని గోవర్ధన్ రెడ్డికి మద్దతుగా ఆ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు గుండాల ఆదినారాయణ, ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు జగన్ ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ ఎందుకు జగన్ కు, కాకానికి మద్దతు ఇవ్వాలని ఓటర్లకు వివరించి కాకాని గెలుపు కోసం అందరూ కృషి చేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాకాని గెలుపు సర్వేపల్లి నియోజకవర్గానికి మలుపు మరోసారి విజయం సాధించి వస్తే మన గ్రామం మరింత అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని, ఎల్లప్పుడూ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అందరికీ అందుబాటులో ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సాగరంలో కొలతలు తునికలపై తహసిల్దార్ తనిఖీలు

విశాలాంధ్ర-అనంతసాగరం: మండలంలోని అనంతసాగరం, ఉప్పలపాడు పెట్రోల్ బం కులు, బంగారు దుకాణాలలో ఆదివారం మండల తహసిల్దార్ నరసింహా రావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంకుల్లోని రికార్డులను పరిశీలించి,కొలతల్లో తేడాలువస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బంగారు దుకాణా లలో నిర్ణీత ధరలకే అమ్మాలని యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ గిరీష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ బృంది పాల్గొన్నారు.

చెన్నుతోటలో చెన్ను వర్గంతో మెట్టుకూరు అత్మీయ సమావేశం

విశాలాంధ్ర-రాపూరు : చెన్నుతోటలో చెన్ను వర్గం,చెన్ను అత్మీ యులతో, నెల్లూరు కేంద్ర సహకార బ్యాంక్ మాజీ చెర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరభంగా మె ట్టుకూరు ధనుంజయ రెడ్డి మాట్లాడుతు వైసీపీ అభివృద్ధికి నియోజక పరిశీలకులుగా ప్రజల్లో మమెకమై సేవలందించిన నాకు ఎంఎల్ఏ టికెట్టు ఇస్తానని నమ్మించి మొసంచేశారన్నారు. పార్టీని వీడి వేంకటగిరి నియోజకవర్గ ఇండి పెండెంట్ అభ్యర్థిగా నిలబడేందుకు నియేజక వర్గంలోని చెన్ను అభిమానులు, ఆత్మీయులు, శ్రేయేభిలాఘలతో, నాయకులతో సోమవారంవేంకటగిరిలోని ఎస్ఆర్ కళ్యాణ మండపంలో సమావేశమై తుదినిర్ణయం ప్రకటించడం జరుగుతుందన్నారు. దివంగత నేత అందరి హృదయాలలో నిలుచుండీ పోయిన చెన్ను బాల కృష్ణా రెడ్డి బాధ్యతలను బాధ్యతాయుతంగా మీకు అండాగ వుంటానని తెలియజేసారు.

నేదురుమల్లిని గెలిపించాలని ఇంటింటా ప్రచారలో కలపాట

విశాలాంధ్ర - రాపూరు : మండలంలోని సిద్దవరం పంచాయతీ పరిధిలోని సిద్దవరం గ్రామంలో బూత్ నంబర్-79 కలపాటి హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వెంకటగిరి అసెంబ్లీ వైసిపి అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి విజయానికి కృషిచేసి భారీ మెజారి టీతో గెలిపిం చాలని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులైన మల్లంపూడి ఉదయ్ భాస్కర్ రెడ్డి, పుట్టంరెడ్డి మునిప్రసాద్ రెడ్డి, కోటంరెడ్డి రవికుమార్ రెడ్డి ,కలపాటి మధుసూదన్ రెడ్డి, మూరం రెడ్డి రామిరెడ్డి, కోటంరెడ్డి విజయ్,గుమ్మా చిరంజీవి, కలపాటి జగన్ రెడ్డి,గుమ్మా అశోక్, రాపూరు మండల సోషల్ మీడియా కన్వీనర్ గుమ్మా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేదురుమల్లి గెలుపు కోసం ఇంటింటా ప్రచారంలో గౌస్‌పీర్

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మేజర్ పంచాయతీలోని సచివాలయం బిట్ 1 రాపూరు పట్టణంలోని 8 వ వార్డులో బూత్ నెంబర్-68 తూర్పు అగ్రర్తకట్ట వీధిలో రాపూరు షాదీ మంజిర్ చెర్మన్ మైనారిటీ నాయకు లు గౌస పీర్ఆధ్వర్యంలో వేంకటగిరి నియేజక వర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి,తిరుపతి పార్లమెంట్ అభ్యర్థిగా గురుమూర్తికి ఓట్లు వేసి అత్యధిక మేజార్టీ తో గెలిపించా లని ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేశారు.సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. మీ పవిత్రమైన 2 ఓట్లను వెసి వైఎస్ఆర్ సిపి అభ్య ర్థ లైన్ ఎంఎల్ఏ గా నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని,ఎంపిగా గురు మూర్తిని గెలిపించాలని షాదిమంజిల్ చెర్మన్ గౌస పీర్ అద్వార్యాన ఆదివారం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్ర,సాయి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతమ్మకు మద్దతుగా ముస్లిం, మైనార్టీలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : టిడిపి మైనారిటీ నేత షేక్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో ఇందుకూరుపేట నుంచి దాదాపు రెండొందల మంది ముస్లిం, మైనారిటీ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు కోవూరు నియోజకవర్గం టిడిపి- జనసేన-బిజెపి ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని మర్యాదపూర్వకంగాకలిసి ఆమె గెలుపు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజయమేలక్ష్యంగాపని చేస్తామన్నారు. అధికార పార్టీ ఒత్తిళ్ల ప్రలోభాలకు లొంగకుండా ప్రశాంతమ్మ విజయం కోసం కృషి చేస్తామన్నారు. కోవూరు నియోజకవర్గం నుంచి తొలి మహిళా శాసనసభ్యులుగా విజయం సాధించి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చరిత్ర సృష్టించాలని ఆకాంక్షించారు.

డిపి గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ క్రాస్‌కు రూ.25 లక్షల విరాళం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లాశాఖలోఉన్నతలసేమియా డే కేర్ సెంటర్ అబివృద్ధికి ఆదివారం దాతలు డిపి గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ దిలీప్ జైన్,రాహుల్ జైన్25,00,000 ల చెక్ నువారి తల్లి జ్ఞాపకార్థం విరాళంగారెడ్ క్రాస్ ఛైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్రెడ్డికి అందచేశారు. ఈ సంధర్భంగా చంద్రశేఖర్రెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆద్వర్యములో నిర్వహిస్తున్నకాన్స ర్హాస్పిటల్, స్పాస్టిక్స్ సెంటర్, బ్లడ్ సెంటర్,వై ఆర్జి కేర్, తలసేమియా డే కేర్ సెంటర్‌ను ఒక సంవత్సర కాలంలో ఆధునీకరించి అత్యుత్తమ సేవలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలియ చేసారు.అందులో భాగమైన తలసేమియాడే కేర్ నందు తలసేమియా బాదితులకు ఉచితంగా సంవత్సరానికి 1500 యూనిట్స్ రక్తాన్ని అందిస్తూ వారికి అన్నీ రకాలుగా సహాయ సహకారాలను రెడ్ క్రాస్అందిస్తుందని తెలియజేశారు. రాబోయే రోజుల్లో తలసీమియా క్లినిక్‌ను 20 పడకల క్లినిక్‌గా అభివృద్ధి చేసి తలసీమియా బాధిత చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ ఛైర్మన్,మేనేజింగ్ కమిటీసభ్యులు దాతలనుసత్కరించి అభినందించారు.తలసేమియా ప్రాజెక్టుకన్వీనర్,డాక్టర్ ఎస్.సీతమాట్లాడుతూ తలసేమియా వ్యాధి గురించి రెడ్ క్రాస్ ద్వారా అవగాహన సదస్సులనునిర్వహిస్తు అందిస్తున్నసేవలనువివరిస్తూచిన్నారులనుతలసేమియా రహితులుగా మార్చే కార్యక్రమములో విజయం సాధిస్తున్నట్లుగా తెలియజేసారు. తలసేమియా కమిటీ మెంబర్ల సహాయ సహకారాలను గురించి కొనియాడారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ ఛైర్మన్ దామిశెట్టి సుధీర్ నాయుడు, కోశాధికారి సురేష్ కుమార్ జైన్, మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్రప్రసాద్, ఎడవలి సురేష్,గునపాటి ప్రసాద్ రెడ్డి,కలికిశ్రీహరిరెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు,వాకాటివిజయకుమార్రెడ్డి, ఎం.వి సుబ్బారెడ్డి, తల సేమియా , కొకన్వీనర్ పర్వీన్, క్యాన్సర్ హాస్పిటల్ కొకన్వీనర్ కమలేశ్ జైన్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ టి.లక్ష్మి, డిసాస్టర్ కన్వీనర్ భాస్కర్ రెడ్డి,కో కన్వీనర్ విజయ్ భాస్కర్,ఏవిఆర్ క్లినిక్ కన్వీనర్ బిరుదువోలు వెంకు రెడ్డి, స్పాస్టిక్స్ సెంటర్ కో కన్వీనర్ యన్.బలరామయ్యనాయుడు,మెడికల్ షాప్ కన్వీనర్ యు.మురళి క్రిష్ణ, బ్లడ్ సెంటర్ కన్వీనర్ సిహెచ్ అజయ్ బాబు,వైఆర్జికేర్ కన్వీనర్ లోకేష్, మొర్గ్ కన్వీనర్ సాయిరాం భగవాన్ మహావీర్ జైన్ ట్రస్ట్ సెక్రెటరీజెపిజైన్ సభ్యులుధర్మేంద్ర జైన్ రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తగిలి సచివాలయం సర్వేయర్ మృతి

విశాలాంధ్ర-అనంతసాగరం: మండలంలోని వెంకట్ రెడ్డిపల్లెలో శనివారం పొలంలో మోటర్ రిపేరు పనులుచేస్తూ విద్యుత్ షాక్‌తో కామిరెడ్డిపాడు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సర్వేయర్ కేత విష్ణువర్ధన్ రెడ్డి మృతిచెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు ఆత్మకూరు ప్రభుత్వఆసుపత్రికి తరలించారు. కేత విష్ణువర్ధన్ రెడ్డి మృతిపై తహసిల్దార్ నరసింహారావు, డిప్యూటీ తాసిల్దార్ గిరీష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, సచివాలయ ఉద్యోగులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

రూరల్ వైసీపీలో100 మంది యువకులు చేరిక

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 26వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లోని వంద మంది యువకులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. ఆదివారం రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కార్యాలయంలో ఆదాల స్వచ్ఛందంగా పార్టీలో చేరేందుకు ముందుకు వచ్చిన 26వ డివిజన్ యువకులకు వైసీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. 26 వ డివిజన్ నుంచి మాజీ కార్పొరేటర్ మళ్లీ బోయిన వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో డివిజన్లోని డ్రైవర్స్ కాలనీ, విక్రమ్ నగర్, త్యాగరాజ నగర్ నుంచి 100 మంది యువకులు పార్టీలోకి రావడం జరిగింది 26వ డివిజన్ నాయకులు సుంకుసత్యం, షేక్ సందని కేవై దయ, కందలసురేష్పల్మాన్ఆధ్వర్యంలోపార్టీలో చేరిన వారిలో డ్రైవర్స్ కాలనీ నుంచి షాహల్, షామీర్ వారి మిత్ర బృందం, విక్రమ్ నగర్ కు చెందిన సోను, అమర్ వారి మిత్ర బృందం, త్యాగరాజ నగర్ చెందిన జి హరిబాబు వారి మిత్ర బృందం వైసీపీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ ఛైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి, సీనియర్ వైస్సార్సీపీ నాయకులు, మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ ప్రెసిడెంట్ మల్లెం సుధీర్ కుమార్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, బిరదవోలు శ్రీకాంత్ రెడ్డి, స్వర్ణ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

జొన్నవాడ అమ్మవారిని దర్శించుకున్న వేమిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : బుచ్చిరెడ్డిపాలెంమండలంలోని జొన్నవాడలో ఉన్న శ్రీకామాక్షి తాయి అమ్మవారిని రాజ్యసభ సభ్యులు టీడీపీ నెల్లూరు పార్లమెంట్అభ్యర్థి వేమిరెడ్డిప్రశాకర్‌రెడ్డి కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్రెడ్డితో కలిసి దర్శించు కున్నారు. ఆదివారంఆలయానికిచేరుకున్న వారికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం వారుఅమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిఅమ్మవారిఆశీసులు తీసుకు న్నారు. ఆలయసమీపంలోఉన్నదుకాణదారులనువేమిరెడ్డిప్రశాంతిరెడ్డిపలకరించారు. వారియోగక్షేమాలుతెలుసుకున్నారు. అనంతరం ప్రశాంతిరెడ్డి మీడియాతో మాట్లాడుతూఈ ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని అమ్మ వారికి వేడుకున్నట్లు స్పష్టం చేశారు. దేనికీ బెదరకుండాఈఎన్నికల్లోముందుకు వెళ్లేలా శక్తినిప్రసాదించాలని కోరుకున్నట్లు చెప్పారు. నాయకులందరితో కలిసి అమ్మ వారిని దర్శించుకోవడంసంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీజిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి ఆలయ మాజీ ఛైర్మన్ పుట్టాసుబ్రహ్మణ్యం నాయుడు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎప్పుడు చూసినా..తాళం వేసే ఉంటున్నాయి

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలో అంగన్వాడి సెంటర్ లో కొన్ని అధికారుల పర్యవేక్షణ లోపం చేత ఎప్పుడు తాళాలు వేసి ఉంటున్నాయి. కనీసం పాఠశాల తెలిసి పదుల రోజులు గడుస్తున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు సరి కదా విద్యార్థుల కు మరియు బాలింతలకు గర్భవతులకు అందించ వలసినటువంటి పౌష్టికాహారాలను అందిస్తున్నారా లేదా అనే పర్యవేక్షణ కూడా అసలు జరగటం లేదు దానికి ఉదాహరణమే మండల పరిధిలోని బద్దిపూడి లో ఉన్న అంగన్వాడీ కేంద్రం. గత రెండు వారాలుగా ఏ సమయానికి వెళ్ళినా తాళాలు వేసే దర్శనమిస్తుంది ఒక్కరోజు మాత్రం తాళం తీసి గడివేసి ఉంది. ఇలా ఉంటే పర్యవేక్షించవలసిన సూపర్వైజర్లు పై అధికారులు మారుమూల ప్రాంతం కావడంతో అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని స్థానికులు వాపోతున్నారు. కనీసం ఒక్క పిల్లవాడిని కూడా పాఠశాలలు తీసుకుని పోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా అధికారులు స్పందించి పాఠశాలను సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

తెదేపా గెలుపులో బీసీలు కీలక పాత్ర పోషించాలి: మన్నేటి

విశాలాంధ్ర-ఉదయగిరి : రానున్న ఎన్నికల్లో ఉదయ గిరి నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ గెలుపునకు బీసీలు కీలక పాత్ర పోషించాలని నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఏఎంసి ఛైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి స్పష్టం చేశారు ఆదివారం మండల పరిధిలోని గంగిరెడ్డిపల్లి లోని తన నివాసంలో మండల బీసీ నాయకులతో ఆయన సమావేశమై మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీ గెలుపులో బీసీలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు బీసీలకు రాజ్యాధికారం కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం అన్నారు 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కృషిచేసి తెలుగుదేశం పార్టీకి ఘన విజయం చేకూర్చాలని కోరారు నియోజకవర్గంలో ఆగిన అభివృద్ధి కొనసాగాలంటే ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ తోనే సాధ్యమన్నారు అదేవిధంగా నెల్లూరు పార్లమెంట్ తెదేపా అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపులో బీసీలు కీలక పాత్ర పోషించబోతున్నారని తెలిపారు కార్యక్రమంలో మండల బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెక్ పోస్ట్‌లో తనిఖీ చేసిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి

విశాలాంధ్ర - మనుబోలు : మనుబోలు మండలం బద్దెవోలు క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్పోస్ట్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి. చిన్న ఓబులేసు ఆదివారం తనిఖీ చేశారు.అదేవిధంగా మండల కేంద్రమైన మనుబోలు లోని పలు కళ్యాణ మండపాలు కాగితాలపూరు లోని వైన్ షాపును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మనుబోలు మండలంలో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు మండల యంత్రాంగం తమ వంతు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఎక్కడ నిబంధన లు ఉల్లంఘించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇంకా రెవెన్యూ అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తాహసిల్దార్ శివ ప్రసాద్,ఎస్సై అజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

క్షయవ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-అనంతసాగరం : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయవ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి దిగుఊరు మీదుగా బస్టాండ్ సెంటర్ చేరుకున్న ర్యాలీ బస్టాండ్ సెంటర్లో టి.బి నివారణ పద్ధతులపై అవగాహన కల్పించారు అనంతరం బస్టాండ్ సెంటర్ లో మానవహారంగా ఏర్పడిన వైద్య ఆరోగ్య సిబ్బంది క్షయ వ్యాధి నిర్మూలనపై డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి డాక్టర్ శ్రావణి లు విశదీకరించారు. క్షయ వ్యాధి నిర్మూలన కొరకు అత్యంత విలువైన టి.బి నిర్ధారణ(గళ్ళె) ట్రూ నాట్ పరీక్షలు ఉచితంగా అనంతసాగరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అందు బాటులో ఉందని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని టీబీ బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలని వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది సి హెచ్ ఓ, పీహెచ్ఎన్ ,ఎంపీ హెచ్ ఈఓ , ఎంపిహెచ్‌వి, ఎంఎల్‌హెచ్ పిలు ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు , ఆశలు పాల్గొన్నారు.

ప్రసన్న కుమార్ రెడ్డి ఓటమి భయం:రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ : కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టిడిపి రూరల్ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని, ప్రశాంతి రెడ్డిని ఆది దంపతులను కీర్తించిన ప్రసన్న కుమార్ రెడ్డి కి ఇప్పుడు వారు ఆది దంపతులు కాకుండా పోయారా అని ధ్వజమెత్తారు. రాజకీయ జీవితంలో ప్రసన్నకుమార్ రెడ్డి ఎన్ని పార్టీలు మారారు గుర్తుందా అని ప్రశ్నించారు. వెన్నుపోటుకు పర్యాయపదం ప్రసన్న కుమార్ రెడ్డి అని విమర్శించారు. ప్రసన్న కుమార్ రెడ్డి పద్ధతి మార్చుకోవాలి ఇష్టారితిగా మాట్లాడితే మా పద్ధతులో సమాధానం చెప్తామని హెచ్చరించారు. మేము కూడా ప్రసన్న కుమార్ రెడ్డి భాషలోనే సమాధానం చెబితే మీ తల ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. విజయ్ సాయి రెడ్డి రాజ్యసభకు రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయాలని సవాల్ విసిరారు. ప్రసన్నకుమార్ రెడ్డి, విజయసాయిరెడ్డి పద్ధతిగా మాట్లాడం నేర్చుకోవాలని హితవు పలికారు. మీరు మారకపోతే మా పద్ధతుల్లో సమాధానం చెబుతామని హెచ్చరించారు.